


# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక




సంపుటి: 01 సంచిక : 279. ఎడిటర్ : సింగిడి అమృత్ తెలంగాణ బుధవారం.23.07.2025 పేజీలు:4, వెల:రూ.1.00

## మహిళలకు బాసటగా మహాలక్ష్మి

హైదరాబాద్ : అమృత్ తెలంగాణ: ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే. ఇప్పటి వరకు 200 కోట్ల(జీరో టిక్కెట్లు) మంది మహిళలు ఈ సౌకర్యాన్ని వినియోగించుకున్నారు. ఆ ఉచిత ప్రయాణాల విలువ రూ.6,700 కోట్లుగా ఉందని ప్రభుత్వం తెలిపింది. ఈ సొమ్మును విడతలవారీగా టీజీఎస్ఆర్టీసీకి అందిస్తున్నామని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పారు. 200 కోట్ల జీరో టిక్కెట్ల మైలురాయిని చేరిన సందర్భంగా బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా 97 ఆర్టీసీ డిపోలు, 341 బస్టేషన్లలో సంబురాలు, ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి అధికారుల్ని ఆదేశించారు. ఈ వేడుకల్లో ప్రజాప్రతినిధులు అంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల మహిళల్లో ఆర్థిక స్వావలంబన పెరిగిందని ఆయన చెప్పారు. 2023 డిసెంబర్ 9 నుంచి ఈ పథకం రాష్ట్రంలో అమల్లోకి వచ్చింది. మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకం, మహిళా సాధికారత మొదలైన అంశాలపై పాఠశాలలు, కళాశాలల విద్యార్థులకు వ్యాస రచన, రంగోలి, చిత్రలేఖనం పోటీలు నిర్వహించాలని నిర్ణయించారు. మొదటి ఐదుగురు విజేతలకు పుస్తకాలు, వాటర్ బాటిళ్లు, పెన్ సెట్లు వంటి బహుమతుల్ని అందించనున్నారు.




సీఎం అభినందనలు

మహాలక్ష్మి పథకం కింద ఉచిత బస్సు ప్రయాణం 200 కోట్ల జీరో టికెట్ల మైలు రాయిని చేరుకుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎక్స్ వేదికగా ప్రకటించారు. ఈ లక్ష్య సాధనలో తెలంగాణ ఆర్టీసీ సిబ్బందిని అభినందించారు. "18 నెలల ప్రజా పాలనలో 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయి ఆడబిడ్డల ఉచిత బస్సు ప్రయాణ పథకం విజయవంతంగా కొనసాగుతుండటం ఆనందంగా ఉంది. ఈ పథకంలో లబ్ధిదారులైన ప్రతి ఆడబిడ్డకు నా అభినందనలు. పథకాన్ని దిగ్విజయంగా అమలు చేయడంలో భాగస్వాములైన ఆర్టీసీ కార్మికులు, సిబ్బంది, యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు" అని సీఎం పేర్కొన్నారు.

## ఓయూ క్యాంపస్‌ను 'క్లోజ్డ్'గా మార్చాలి

ఓయూ : అమృత్ తెలంగాణ: ఉస్మానియా విశ్వవిద్యాలయాన్ని క్లోజ్డ్ క్యాంపస్‌గా మార్చాలని ఓయూ విద్యార్థులు డిమాండ్ చేశారు. విద్యార్థులు మంగళవారం ఆర్ట్స్ కళాశాల ప్రధాన రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ.. క్యాంపస్‌లోకి బయటి వ్యక్తులు వచ్చి మద్యం పార్టీలు, అసాంఘిక కార్యకలాపాలు చేస్తుండటంతో విద్యా వాతావరణం తీవ్రంగా ప్రభావితమవుతోందని తెలిపారు. అందువల్ల యూనివర్సిటీలోకి ప్రయివేటు వ్యక్తులు రాకుండా క్లోజ్డ్ క్యాంపస్ చేయాలని కోరారు. ఈ క్రమంలో పోలీసులు



అక్కడకు చేరుకుని విద్యార్థులను అరెస్టు చేసి లాలాగూడ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఓయూ క్యాంపస్‌లో సోమవారం బయటి నుంచి వచ్చిన కొంతమంది యువకులు మద్యం సేవించి విద్యార్థులపై దాడి చేసినట్టు విద్యార్థులు ఆరోపించారు.

## చేనేత కార్మికుల బతుకుల్లో మార్పు

చౌటుప్పల్. అమృత్ తెలంగాణ: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న తెలంగాణ నేతన్న భరోసా, నేతన్న భద్రత, తెలంగాణ నేతన్న పొదుపు-రుణమాఫీ పథకాలతో చేనేత కార్మికుల బతుకుల్లో మార్పు వస్తుందని చేనేత జౌళి, హస్తకళల శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ శైలజ రామయ్యర్ అన్నారు. యాదాద్రిభువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలోని పద్మావతి ఫంక్షన్ హాలులో మంగళవారం చేనేత కార్మికులకు 'నేతన్న భరోసా' పథకం విధివిధానాలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా శైలజ రామయ్యర్ మాట్లాడుతూ.. ఏడాది కాలంలో కనిష్టంగా నాలుగు వార్పులు, 28 చీరలు నేసి వాటిపై తెలంగాణ హ్యాండ్లూమ్ లేబుల్ అంటించి జిల్లా సహాయ సంచాలకుల కార్యాలయానికి పంపితే.. ప్రతి చేనేత కార్మికుడికీ రూ.18,000, అనుబంధ కార్మికులకు రూ.6,000 బ్యాంకు ఖాతాల్లో నేరుగా జమవుతాయని వివరించారు. రుణమాఫీ, నేతన్న భద్రత గురించి వివరించారు. ఇలాంటి సదస్సు చేనేత కుటుంబాలకు ఎంతో తోడ్పాటు అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో చేనేత జౌళి శాఖ అదనపు సంచాలకులు బి.శ్రీనివాస్‌రెడ్డి, సంయుక్త సంచాలకులు బి.ఇందుమతి, రీజినల్ డిప్యూటీ డైరెక్టర్ బి.పద్మ, యాదాద్రిభువనగిరి జిల్లా సహాయ



సంచాలకులు ఎ.శ్రీనివాస్, నల్లగొండ జిల్లా సహాయ సంచాలకులు ఎస్.ద్వారక, చేనేత శాఖ డీఓలు, ఏడీఓలు, మాజీ అధ్యక్షులు, ఉమ్మడి జిల్లా చేనేత కార్మికులు పాల్గొన్నారు.

## అరుదైన ఘనత సాధించిన హైదరాబాద్ నిమ్స్ ఆసుపత్రి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: హైదరాబాద్‌లోని నిమ్స్ యూరాలజీ విభాగం అరుదైన రికార్డును నెలకొల్పింది. గత ఆరు నెలల్లోనే 100 కిడ్నీ మార్పిడి సర్జరీలను విజయవంతంగా పూర్తి చేసింది. 1989లో ప్రారంభమైనప్పటి నుంచి మూత్రపిండ మార్పిడి అవసరమైన వారికి నిమ్స్ ఆశాదీపంలా కనిపిస్తోంది. 2015లో సీనియర్ ప్రొఫెసర్, విభాగాధిపతి డా. సి. రామ్ రెడ్డి బాధ్యతలు చేపట్టిన తర్వాత శస్త్రచికిత్సల సంఖ్య గణనీయంగా పెరిగింది. డా. రామ్ రెడ్డి, సీనియర్ ప్రొఫెసర్ డా. రాహుల్ దేవరాజ్‌ల బృందం గత పదేళ్లలో 1000కి పైగా కిడ్నీ మార్పిడులను విజయవంతంగా పూర్తి చేసింది. ప్రతి సంవత్సరం 100కి పైగా మార్పిడులు చేస్తున్నారు. గత రెండేళ్లుగా ఈ సంఖ్య మరింత పెరిగింది.




దేశంలో అత్యధిక కిడ్నీ మార్పిడులు చేసే మూడు అగ్రశ్రేణి వైద్య సంస్థలలో నిమ్స్ ఒకటిగా నిలుస్తోంది. రోబోటిక్ సిస్టమ్ లభ్యతతో సాంకేతికంగానూ నిమ్స్ ముందంజలో ఉంది. కిడ్నీ మార్పిడులతో పాటు, ఇదే బృందం ప్రతి నెలా 1000కి పైగా ఇతర శస్త్రచికిత్సలు నిర్వహిస్తోంది. అంటే సంవత్సరానికి 12,000కు పైగా శస్త్రచికిత్సలు జరుగుతున్నాయి. అలాగే గత రెండేళ్లలో 350కి పైగా రోబోటిక్ సర్జరీలను విజయవంతంగా నిర్వహించారు.

## మోసం చేయడం ఈటలకు కొత్తేమీ కాదు

హుజురాబాద్ : అమృత్ తెలంగాణ: మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు మోసం చేయడం కొత్తేమీ కాదని, పార్టీని, ప్రజలను మోసం చేసి దొడ్డిదారిన సీఎం కావాలనుకున్నారని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ జిల్లా హుజురాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్‌లో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈటల రాజేందర్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి అన్నం పెట్టిన కేసీఆర్‌తోపాటు హుజురాబాద్ ప్రజలను, కార్యకర్తలను మోసం చేశారన్నారు. కేసీఆర్‌ను విమర్శించే స్థాయి ఈటలకు లేదని, కేసీఆర్ భిక్షతో పదవులు పొంది ఇప్పుడు ఆయనను విమర్శించడం సిగ్గుచేటన్నారు. పార్టీలో ఉంటూ వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి కావాలనుకున్న నీ ఆశలను బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తిప్పి కొట్టారని అన్నారు. పేద ప్రజల నుంచి వందలాది ఎకరాలు కబ్జా చేసినందుకే మంత్రి పదవి నుంచి కేసీఆర్ భర్తరఫ్ చేశారని ఆరోపించారు. రాజేందర్ పార్టీలో చేరకముందే మా నాన్న సాయినాథ్‌రెడ్డి, కెప్టెన్ లక్ష్మి కాంతారావు హుజురాబాద్ నియోజకవర్గంలోని అన్ని స్థానాలను గెలిపించారని గుర్తు చేశారు. హుజురాబాద్ గడ్డ ఎప్పటికీ కేసీఆర్ అడ్డాగానే ఉంటుందని చెప్పారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామంలోనూ సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, కౌన్సిలర్లను గెలిపించుకునే బాధ్యత తనపై ఉందన్నారు. అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా కరీంనగర్ ఎంపీ బండి సంజయ్‌తో తాను కలిసి వెళ్తే.. బీజేపీలో కలుస్తారంటూ ప్రచారం చేయడం తగదన్నారు. ఇటీవల ఈటల రాజేందర్ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో కలిసి ఫంక్షన్‌కు వెళ్లడంలో ఆంతర్యమేంటన్నారు. బండి సంజయ్ ట్రాప్‌లో పడింది నేను కాదని.. ఈటలనేనన్నారు.



ఈటలను నమ్ముకుని బీజేపీలో చేరిన హుజురాబాద్ నాయకులు, కార్యకర్తలు తిరిగి బీఆర్ఎస్‌కి రావాలని ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి బండ శ్రీనివాస్, పీఏసీఎస్ చైర్మన్ ఎడవెల్లి కొండల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షులు కొలిపాక శ్రీనివాస్, మండల అధ్యక్షులు సంఘం ఐలయ్య, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ రావు, మాజీ మున్సిపల్ జమ్మికుంట చైర్మెన్ తక్కలపల్లి రాజేశ్వరరావు, సీనియర్ నాయకులు గందె శ్రీనివాస్, సురేందర్ రెడ్డి ఉన్నారు.

## పాఠాలు చెప్పకుండా..ఓ టీచర్ వికృత చేష్టలు

హైదరాబాద్: అమృత్ తెలంగాణ: సర్కార్ కొలువుంటే ఏమి చేసినా.. చేయకున్నా అడిగెదెవర్నీ కొందరు ఉద్యోగులు ఇష్టారీతిన వ్యవహరిస్తుంటారు. వాళ్లు చక్కదిద్దాల్సిన పనులను పక్కకు పెట్టి..డ్యూటీలో పిచ్చిచేష్టలకు పునుకుంటారు. అలాంటి ఘటనే మహారాష్ట్రలోని ఓ ప్రభుత్వ పాఠశాల్లో చోటు చేసుకుంది. పిల్లలకు పాఠాలు చెప్పాల్సిన పంతులమ్మ..ఎంచక్కా క్లాస్ రూంలోనే జుట్టు వేసుకుంటూ..ఆయిల్ మసాజ్ చేసుకుంటుంది. ప్రస్తుతం అందుకు సంబంధించిన వీడియో నెట్టింట్లో వైరల్ అవుతుంది. సదురు టీచర్ తీరుపై నెటిజన్లు దుమ్మెత్తిపోస్తున్నారు. ఆ టీచర్‌పై కఠిన తీసుకోవాలని కామెంట్ల రూపంలో డిమాండ్ చేస్తున్నారు.

మరోవైపు అసలే సర్కార్ బడులంటే చిన్నచూపు.. అరకొర వౌలిక



సదుపాయలతో చాలా రాష్ట్రాల్లో ప్రభుత్వ బడుల్లో విద్యార్థుల శాతం పడిపోతుంది. నాణ్యతలేని చదువులకు తోడు ఆయా ప్రభుత్వాల ఆదరణ లేక, ఉన్నా ఎటువంటి నిర్మాణాత్మక పాత్ర పోషించక చాలా చోట్ల సర్కార్ బడులు కాలం వెళ్లదిస్తున్నాయి. పిల్లల శాతం తక్కువ ఉందనే సాకుతో.. విలీనం పేరుతో పలు రాష్ట్రాల్లో ప్రభుత్వ బడులను ఎత్తేసే కుట్ర జరుగుతోంది. ఈక్రమంలో ఈ తరహా ఘటనలు జరగడంపై విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొందరి ఉపాధ్యాయుల తీరుతో ప్రభుత్వ బడుల ప్రతిష్ట దిగజారుతుందని విద్యావేత్తలు మండిపడుతున్నారు.

## దాశరథి విగ్రహ ప్రతిష్టాపన చర్యలు ప్రారంభం

అమృత్ తెలంగాణ: మహాకవి దాశరథి కృష్ణమాచార్య విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ప్రతిష్టించేందుకు కార్యాచరణ ప్రారంభించినట్టు సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు తెలిపారు. హైదరాబాద్ రవీంద్రభారతిలో మంగళవారం భాషా సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో దాశరథి శత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వేదికపై కవి అన్నవరం దేవేందర్‌కు దాశరథి సాహితీ పురస్కారాన్ని మంత్రులు బహూకరించారు. అనంతరం మంత్రి జూపల్లి మాట్లాడుతూ.. తెలంగాణ నేలపై ఉద్యమించిన సాహితీ కిరణం దాశరథి కృష్ణమాచార్యని అన్నారు. దాశరథి రచనలను రాష్ట్ర వ్యాప్తంగా 12,000 పంచాయతీల గ్రంథాలయాల్లో అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. రాష్ట్రంలోని సాహిత్య ప్రముఖుల రచనల ప్రచారానికి తనకు వార్షికంగా వచ్చే నిధుల నుంచి రూ.కోటి కేటాయిస్తానని ప్రకటించారు. అలాగే, యువతలో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించేందుకు మరో కోటి రూపాయలు వెచ్చిస్తానని తెలిపారు.

రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. దాశరథి తెలంగాణ ఉద్యమానికి స్ఫూర్తి అని చెప్పారు. ఆయన ప్రభావంతో ఎందరో కవులు సామాజిక స్పృహతో రచనలు చేశారని, అందులో అవార్డు గ్రహీత దేవేందర్ ఒకరని చెప్పారు. కవి జయరాజ్ మాట్లాడుతూ.. దాశరథి "అన్నార్తులు అనాథలు" లేని కాలం



ఊహించారని, అది ప్రభుత్వం సాకారం చేస్తే దాశరథికి సరైన గుర్తింపని చెప్పారు. కవి యాకూబ్ మాట్లాడుతూ.. దాశరథి గీతం "ఆ చల్లని సముద్ర గర్భంలో.." జాతి జనులు పాడుకునే మంత్రంలా మారిందన్నారు. స్వాగతం పలికిన సాంస్కృతిక శాఖ సంచాలకులు డాక్టర్ మామిడి హరికృష్ణ మాట్లాడుతూ.. దాశరథి అవార్డుకు ఎంపికైన దేవేందర్ తెలంగాణ సాంస్కృతిక జీవన చిత్రాన్ని తన రచనల్లో చూపారని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గీత రచయిత అందెశ్రీ, దాశరథి తనయుడు లక్ష్మణ్, కుమార్తె ఇందిర తదితరులు పాల్గొన్నారు.

## దాశరథి కృష్ణమాచార్యకు సరైన గౌరవమివ్వని ప్రభుత్వం

అమృత్ తెలంగాణ: దాశరథి కృష్ణమాచార్యకు ప్రభుత్వం సరైన గౌరవం ఇవ్వలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షులు, ఎమ్మెల్సీ కవిత అన్నారు. నిజాం రాచరిక పాలన నుంచి విముక్తి కోసం కలం పట్టిన దాశరథి కృష్ణమాచార్య శత జయంతి ఉత్సవాలను ప్రభుత్వం ఏడాది అంతా నిర్వహించకపోవటం విచారకరమన్నారు. హైదరాబాద్ తెలుగు విశ్వవిద్యాలయం ఎన్‌టీఆర్ కళా మందిరంలో మంగళవారం తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో దాశరథి కృష్ణమాచార్య శత జయంతి ఉత్సవం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చిన్నగూడూరు అనే మారుమూల గ్రామంలో పేద కుటుంబంలో జన్మించిన దాశరథి తన కలంతో ఉద్యమజ్యోతి రగిలించిన మహానుభావుడు అని అన్నారు. గిరిజనులు, పేదల బాధలను కవితల్లో ఆవిష్కరించారని, నిజాం




పాలనలో ఆయనను ఖిల్లా నిజామాబాద్ జైలులో బంధించడం చరిత్రలో మరిచిపోలేని ఘట్టమని తెలిపారు. ఆ జైలు అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని, దాశరథి జ్ఞాపకార్థంగా నిలువెత్తు విగ్రహం కూడా అక్కడ ప్రతిష్టించామని అన్నారు. మాజీ సంపాదకులు, ప్రముఖ జర్నలిస్టు కె.శ్రీనివాస్ మాట్లాడుతూ.. దాశరథి జీవితం అంతా పోరాటాలమయమని అన్నారు. ఆయన కవితా సంపుటి అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యంగా యువతకు చేరువ కావాలన్నారు. ప్రముఖ కవి డా.నాళేశ్వరం శంకరం, సాహితీవేత్త డా.అమ్మంగి వేణుగోపాల్ ప్రసంగించారు. అనంతరం జరిగిన 'అగ్నిశిఖ' కవి సమ్మేళనంలో డా. కందుకూరి శ్రీరాములు, మౌనశ్రీ, మల్లిక్, సంపత్, జయంతి తదితరులు స్వీయ గీతాలను చదివారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

## కల్లూరు మోడల్ స్కూల్ సందర్శన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్





కోరుట్ల అమృత్ తెలంగాణ జూలై 22 ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కోరుట్ల పట్టణ మరియు కోరుట్ల మండలానికి చెందిన 4,56,500/- రూపాయల విలువగల 24 సీఎంఆర్ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ అందించడం జరిగింది, అనంతరం కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలో మోడల్ స్కూల్ ను సందర్శించి వివిధ సమస్యలపై ఆరా తీశారు, సంబంధిత సమస్యలపై అధికారులతో మాట్లాడారు అలాగే స్కూల్ లో విద్యార్థిని విద్యార్థుల,బాగోగులు వారిని అడిగి స్వయంగా తెలుసుకున్నారు అనంతరం స్కూల్ లో డిజిటల్ పాఠ్యాంశాల తీరును విద్యార్థులతో కలిసి పాఠాలను విన్నారు పాఠశాలకు ఒక బస్ మాత్రమే నడుస్తుందని విద్యార్థులు తెలుపగా ఆర్టీసి డిపో మేనేజర్ తో పాఠశాల సమయాన్ని బట్టి ఇంకో బస్ నడపాలని తెలిపారు స్కూల్ లో ఎలక్ట్రిసిటీ సమస్య ఉన్నందువల్ల సంబంధించిన అధికారులతో మాట్లాడటం జరిగింది, హాస్టల్ లో వాటర్ టాయిలెట్స్ సమస్య ఉన్నదని వివరించిగా స్పెషల్ ఆఫీసర్ రజిత తో మాట్లాడి ఇట్టి సమస్యను త్వరితగతన పూర్తి చేయాలని కోరారు ఎమ్మెల్యే గారితో పాటు కోరుట్ల మండల బీఆర్ఎస్ అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ మాజీ సర్పంచ్ అంజయ్య మాజీ ఉపసర్పంచ్ రాకేష్ తదితరులు ఉన్నారు.

# మంత్రి శ్రీదర్ బాబును కలిసిన కల్వకుంట్ల సుజిత్ రావు



మల్లాపూర్ అమృత్ తెలంగాణ జూలై 22 మండలం లోని పలు గ్రామాల అభివృద్ధి పనులు త్వరగా ప్రారంభించాలని తెలంగాణ రాష్ట్ర మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు ను కల్వకుంట్ల సుజిత్ రావు కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది,మల్లాపూర్ మండల కేంద్రానికి రోడ్డు మార్గాన్ని ఇంతకుముందే టెండర్ అయినందున దానికి సంబంధించిన పనిని ప్రారంభించాలని కోరగా, అధికారులతో మాట్లాడి తొందర్లో పనులను చేపట్టాలని, అధికారుల కు ఆదేశించారు అని తెలపడం జరిగింది,అలాగే మెయిన్ రోడ్డు వెంబడి ఇరువైపులా డ్రైనేజీ నిర్మించాలని మంత్రికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందనీ, అలాగే పలు గ్రామాల దేవాలయాలకు ధూప దీప నైవేద్యాలకు కేటాయించవలసిందిగా కోరడమైనది తెలిపారు.వీరితో కాంగ్రెస్ నాయకులు మైబూబ్ ఉన్నారు.

# జిల్లాలోని అటవీ ప్రాంత ప్రజలందరికీ మెరుగైన వసతులు కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి : మంగళవారం సాయంత్రం కలెక్టరేట్లోని సమావేశం మందిరంలో జిల్లా స్థాయి అటవీ కమిటీ (డి ఎల్ సి) సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని అటవీ, గిరిజన ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా, మౌలిక సదుపాయాలను కల్పించే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆయా ప్రాంతాల్లో చేపట్టే అభివృద్ధి పనులు, ప్రాజెక్టులకు అటవీ శాఖ అధికారులు సహకరించాలని చెప్పారు. మెరుగైన వసతుల కల్పన ద్వారా అటవీ ప్రాంత ప్రజల అభివృద్ధి సాధ్యపడుతుందని అన్నారు. మెరుగైన రోడ్డు, రవాణా సౌకర్యాలు కల్పించడం ద్వారా జిల్లా కేంద్రానికి, మండలానికి కనెక్టివిటీ పెరుగుతుందని పేర్కొన్నారు. అటవీ ప్రాంతాలలో అభివృద్ధి పనులు చేపట్టే ముందు సంబంధిత శాఖల అధికారులు పరివేష్ పోర్టల్ లో అనుమతులు తీసుకోవాలన్నారు. అలాగే కడెం మండలం మైసంపేట్ పునరావాస గ్రామ అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబానికి మనీ ప్యాకేజీ, అటవీ హక్కుల చట్టం కింద సాగుభూములు అందించే ప్రక్రియ సమర్థవంతంగా నిర్వహించాలన్నారు. పునరావాస గ్రామాన్ని అన్ని అంశాల్లో అభివృద్ధి చేసేందుకు పటిష్ట చర్యలు కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, డి ఎఫ్ ఓ నాగిని భాను, ఆర్డిఓ రత్నకళ్యాణి, రెవెన్యూ, ఇంజనీరింగ్ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ రైతులకు యూరియా కొరత లేకుండా చూడండి...

## పిఎసిఎస్ సెక్రటరీకి, అగ్రికల్చరల్ ఆఫీసర్కు వినతి పత్రం అందజేసిన ఎస్ జె డబ్ల్యూహెచ్ ఆర్ సి తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం చైర్మన్ డాక్టర్ సాప పండరి:....-

### సానుకూలంగా స్పందించిన ప్రభుత్వ అధికారులు:....



పిఎసిఎస్ సెక్రటరీ వినతిపత్రం అందజేస్తున్న డాక్టర్ సఫా పండరి

నిర్మల్ జిల్లా కుబీర్ జులై 22 అమృత్ తెలంగాణ కుబీర్, మండల కేంద్రంలోని పిఎసిఎస్ సొసైటీ సెక్రటరీ,అగ్రికల్చరల్ ఆఫీసర్కు సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తెలంగాణ రాష్ట్ర సమాచార హక్కు చట్టం చైర్మన్ డాక్టర్ సాప పండరి """"రబీ పంట జొన్నకు సంబంధించిన డబ్బులు""""ఇప్పటి వరకు చాలా మంది వ్యవసాయదారుల ఖాతాలలో జమ కాలేదని, వెంటనే వారి ఖాతాలలో జమ అయ్యేటట్టు చూడాలని,అదే విధంగా యూరియా,డి ఏ పి,20-20-0 వంటి ఎరువులు ప్రభుత్వం తక్కువ ధరకు సొసైటీ ద్వారా అందిస్తున్నందున,రైతులు ఇక్కడే కొనుగోలు చేయాలని చూస్తారని,కాబట్టి రైతులకు ఎరువుల కొరత లేకుండా, ఎప్పటికప్పుడు అందించాలని, అదే విధంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన """నానో యురియా""" పై అవగాహన సదస్సులు నిర్వహించి యూరియా వాడకం తక్కువ చేయించి, నానో యూరియా వాడేటట్టు చూడగలరని వినతి పత్రం అందించగా-సానుకూలంగా స్పందించిన సెక్రటరీ క్రాంతి కుమార్, అగ్రికల్చర్ ఆఫీసర్ సారిక తప్పకుండా రైతులకు మూడు నాలుగు రోజులలో జొన్న డబ్బులు జమ అయ్యేటట్టు చూస్తామని, ఎరువుల కొరత లేకుండా రైతులకు సహకరిస్తామని, నానో యూరియా పై అవగాహన సదస్సులు నిర్వహిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయదారులు తిప్ప గణేష్,బోరే దత్తాత్రి,పద్మశాలి అనిల్, కైలాస్ మర్లగొండ, పాల్జా ఆనంద్, పలువురు మండల వ్యవసాయదారులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పథకాలను విస్తృత ప్రచారం కల్పించాలి:

## రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.



అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి మంగళవారం హైదరాబాదులోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయం నుంచి రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనరు సీహెచ్. ప్రియాంక, ఇతర అధికారులతో కలిసి అన్ని జిల్లాల పౌర సంబంధాల అధికారులతో జూమ్ కాల్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేదల ఉన్నతికి ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాల వివరాలన్నీ విస్తృతంగా ప్రచారం కాల్పించాలని ఆదేశించారు. ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా ప్రభుత్వానికి ప్రజలకు మధ్య అనుసందానకర్తలుగా వ్యవహరించాలని అన్నారు. ఈ జూమ్ మీటింగ్ లో జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి ఇ. విష్ణువర్ధన్ జిల్లా సమీకృత కలెక్టరేట్ కార్యాలయాల సముదాయంలోని జిల్లా పౌర సంబంధాల కార్యాలయం నుంచి పాల్గొన్నారు.

# మొక్కలు నాటిన గ్రామస్తులు

తిమ్మాజిపేట :అమృత్ తెలంగాణ: మండల కేంద్రంలో ఉన్న గోరిట గ్రామంలో మంగళవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. గ్రామస్తులు గ్రామపంచాయతీ నుండి సింగల్ విండో కార్యాలయం వరకు అలాగే గొరిట నుండి గుమ్మకొండ కు వెళ్లే రహదారి కిరువైపుల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా దామోదర్ రెడ్డి మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్క కు నీరు పోసి బతికించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని చెట్ల పెంపకం ద్వారా మానవ మనుగడకు మూడిపని ఉందని చెట్లు ఉంటేనే వర్షాలు బాగా పడతాయని అందుకోసం గ్రామంలో ప్రతి ఒక్కరు మొక్కలు నాటేందుకు ముందుకు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

# వ్యవసాయ క్షేత్రాల పర్యటన...

## జగిత్యాల్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు తిమ్మాపూర్ లో వ్యవసాయ క్షేత్రల పర్యటన.... రైతులకు పలు సూచనలు అందజేసిన విద్యార్థులు..




పత్తి పంటను పరిశీలిస్తున్న వ్యవసాయ కళాశాల విద్యార్థులు



వ్యవసాయ కూలీలతో నాట్లు వేస్తున్న వ్యవసాయ కళాశాల విద్యార్థులు

నిర్మల్ జిల్లా బైంసా మండలం తిమ్మాపూర్ జులై 22 అమృత్ తెలంగాణ తిమ్మాపూర్ గ్రామంలో జగిత్యాల వ్యవసాయ కళాశాల విద్యార్థులు మంగళవారం తిమ్మాపూర్ లో వ్యవసాయ క్షేత్రల పర్యటన చేశారు వారు రైతులకు సూచనలు ఇస్తూ పత్తి పంటలో ఎల్లోటిక్స్ ట్రాప్స్ అదేవిధంగా బస్వరం వల్ల కలిగే లాభాల గురించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు కులంకుషంగా వివరించారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల విద్యార్థులు మౌనిక, కావ్య, జ్యోతి, అక్షిత, అలేఖ్య, రైతులు గోపి సుదన్, తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి జన్మదిన వేడుకలు

## పెద్ద ఎత్తున హాజరై తమ అభిమాన నాయకుడికి పుట్టినరోజు శుభకాంక్షలు తెలియజేసిన నాయకులు, కార్యకర్తలు

## భారీ కేక్ కట్ చేసి, బాణాసంచా పేల్చి పెద్ద ఎత్తున సంబరాలు..




బోరంచు శ్రీకాంత్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్న మాల సంఘం జిల్లా అధ్యక్షులు కొప్పుల రమేష్ మరియు మాల సంఘం నాయకులు




బోరంచు శ్రీకాంత్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఆత్రం సుగుణక్క

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని మావలలోని అయన నివాసంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నాయకులు, పలువురు రైతు, కుల, రాజకీయ, ప్రజా, ఉద్యోగ సంఘాల నేతలు కలిసి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన జన్మదిన వేడుకల్లో ఆదిలాబాద్ జిల్లా నలుమూలలనుండి పెద్ద ఎత్తున హాజరైన కాంగ్రెస్ శ్రేణుల నడుమ భారీ కేక్ ను కట్ చేసి శ్రీకాంత్ రెడ్డి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం బాణాసంచా పేల్చి సంబరాలు చేయడం జరిగింది. వేడుకల్లో టిపిసిసి ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క పాల్గొని శ్రీకాంత్ రెడ్డి ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. భవిష్యత్తులో ఎన్నో ఉన్నత పదవులు పొంది రాజకీయంగా రాణించాలని ఆశిర్వదించడం జరిగింది. వేడుకల్లో జిల్లాలోని అన్ని మండలల అధ్యక్షులు, ముఖ్య నేతలు, యువజన కాంగ్రెస్, కిసాన్ కాంగ్రెస్, INTUC ,NSUI అనుబంధ సంఘాల నాయకులు, ఉద్యోగ, విద్యార్థి, రాజకీయా, కుల, మీడియా ప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి శ్రేణులు సంసిద్ధం కావాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ పేర్కొన్నారు



కండువా కప్పి బిజెపి పార్టీకి ఆహ్వానిస్తున్న శాసనసభ్యులు పాయల్ శంకర్



హాజరైన బిజెపి నాయకులు

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : మంగళవారం భోరాజ్ మండల పార్టీ వర్క్ షాప్ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా పెండల్ వాడకు చెందిన పలువురు కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు బిజెపి పార్టీలో చేరగా.. ఎమ్మెల్యే వారికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. రాష్ట్రంలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీపై తీవ్రమైన వ్యతిరేకత ఉందని, గత పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆరోపించారు. గ్రామాలలో బిజెపికి మంచి ఆదరణ ఉందని . ప్రతి ఒక్క కార్యకర్త బూత్ స్థాయి నుంచి పని చేయాలని రాబోవు ఎన్నికల్లో బిజెపికి మంచి అవకాశం ఉందని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఇంచార్జ్ దినేష్ మాటోలియా. విజయ్. అశోక్ రెడ్డి.సన్నీ. కరుణాకర్ రెడ్డి. రాందాస్. రమేష్. వెంకన్న. రమేష్. నరేష్ . గంగాధర్. మండల అధ్యక్షులు నాయకులు పాల్గొన్నారు

# బీఆర్ఎస్ ఇన్సూరెన్స్ చెక్కును లబ్ధిదారునికి అందజేసిన మాజీ ఎమ్మెల్యే



భువనగిరి :అమృత్ తెలంగాణ: భువనగిరి జిల్లా కేంద్రంలోని 8 వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్త భార్గవ్ తేజ యాక్సిడెంట్ లో మరణించగా, బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ ఇన్సూరెన్స్ లో భాగంగా 2 లక్షల రూపాయల చెక్కును లబ్ధిదారునికి మాజీ ఎమ్మెల్యే పైల శేఖర్ రెడ్డి మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు చేయడం, కొన్ని నెలల క్రితం యాక్సిడెంట్లో చనిపోగా సభ్యత్వ నమోదు రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ చెక్కును లబ్ధిదారుని తల్లి సరోజకు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొలుపుల అమరేందర్, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు ఏవి కిరణ్ కుమార్ , రచ్చ శ్రీనివాసరెడ్డి, నాయకులు ఇట్టబోయిన గోపాల్, అజీముద్దీన్, రాచమల్ల సుదర్శన్ లు పాల్గొన్నారు .

# బాలశక్తి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పన.







అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి మంగళవారం నిర్మల్ గ్రామీణ మండలం రత్నపూర్ కాండ్లి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజరు రామ్ గోపాల్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎల్డిఎం మాట్లాడుతూ, విద్యార్థులంతా పాఠశాల స్థాయి నుంచే ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. బ్యాంకింగ్ వ్యవస్థను అర్థం చేసుకోవడం, సైబర్ నేరాల పట్ల అప్రమత్తత, పొదుపు, తదితర బ్యాంకింగ్ కార్యకలాపాలు అన్ని ఆర్థిక అక్షరాస్యతకు సంబంధించినవేనని అన్నారు. బ్యాంకింగ్ కార్యకలాపాకు వినియోగించే వివిధ రకాల ఫారములను గురించి విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల కుటుంబాల నిత్యజీవితంలో అవసరమగు పంట, విద్య, గృహ, వాహన, తదితర రుణాల వివరాలను అర్థమయ్యేలా విద్యార్థులకు చెప్పారు. విద్యార్థులకు పొదుపుపై అవగాహన కల్పిస్తూ భవిష్యత్తు కోసం ఆర్థికంగా ఇప్పటి నుంచే స్థిరమైన ప్రణాళికతో సన్నద్ధంగా ఉండాలన్నారు.

చిన్నచిన్న పొదుపులను అలవాటు చేసుకోవాలని సూచించారు. నేటి సాంకేతిక యుగంలో ఎన్నో ఆర్థిక నేరాలు జరుగుతున్నాయని వాటిపట్ల అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంకు రుణాలు పొందుటలో కీలకపాత్ర వహించే సిబిల్ స్కోర్ విధానాన్ని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# సోన్ మండలం జాఫ్రాపూర్ గ్రామంలో ఎన్డీఆర్ఎఫ్ బృందం అవగాహన కార్యక్రమం.





అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ మంగళవారం సోన్ మండలం జాఫ్రాపూర్ గ్రామంలో ప్రజలకు ఎన్డీఆర్ఎఫ్ బృందం ఆధ్వర్యంలో విపత్తు నిర్వహణ పై అవగాహన కల్పించారు. కమాండెంట్ అమర్ ప్రతాప్ సింగ్ నేతృత్వంలోని బృందం అకాల వర్షాలు సంభవించినపుడు, ఇతర ప్రమాదాలు, విపత్కర సమయాల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, తీసుకోవాల్సిన రక్షణ చర్యలు, ప్రాణ రక్షణ, తదితర అంశాలపై మాక్ డ్రిల్ రూపంలో అవగాహన కల్పించారు. అనంతరం శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ ఆఫీసర్ దుర్గే శివాజీ సోన్ ఎంపిడివో, డిప్యూటీ తహసిల్దార్, ఆర్ఐ, గ్రామస్థులు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్టు ఉద్యోగుల సంక్షేమం మరిస్తే ఎలా?

అమృత్ తెలంగాణ : కమలరాణి..కెజిబివి ఒకేషనల్ టీచర్. " మాకు ఎప్పుడు వేతనాలు పెరుగుతాయి" అని రోజూ ఫోన్ చేసేది. ఒక రోజు గ్రూప్ మెసేజ్ వచ్చింది ఆమె ప్రమాదంలో మరణించారు అని. లక్ష్మి ఔట్సోర్సింగ్ ఉద్యోగి. భర్త చనిపోయాడు, ఇద్దరు పిల్లలు, వచ్చే జీతం పదిహేను వేలు, రేషన్ కార్డు, వితంతువు పెన్షన్ రెండూ లేవు, అద్దె ఇంట్లో ఉంటుంది. సూర్యనారాయణ కాంట్రాక్టు ఉద్యోగి 62 ఏళ్ళు. రిటైర్ వయస్సు పెంచుతారని ఆశగా ఎదురుచేస్తూ, ఎలాంటి బెనిఫిట్స్ లేకుండా రిటైర్ అయ్యారు. ఇలాంటి పరిస్థితుల్లో మార్పుల కోసం ఎదురుచూస్తున్న నేపథ్యంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి సర్కార్ ఏడాది పూర్తి చేసుకుంది. మున్సిపల్, పంచాయితీరాజ్, విద్యుత్ రంగం, యూనివర్సిటీలు, సమగ్ర శిక్షా, నేషనల్ హెల్త్, కెజిబివి, ఉపాధి హామీ అన్ని ప్రభుత్వపథకాలు, ప్రభుత్వ సొసైటీలు, టిటిడి తదితర ధార్మికసంస్థలలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్, ఆప్కాస్ ఉద్యోగులకు, మినిమం ట్కెంస్కేల్ అమలు కోసం కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు. ప్రభుత్వం జీవో నెం.2 విడుదల, ఔట్సోర్సింగ్ కార్పొరేషన్ రద్దుపై లీకులు, నియామకాల బాధ్యత ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పజెప్పడం వంటి నిర్ణయాలు చిరుద్యోగులను అభద్రతాభావంలోకి నెట్టేస్తున్నాయి. ప్రభుత్వాలు మారుతున్నా కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత లేకుండా పని చేయించుకుంటున్న ఈ విధానాలు మార్పు కోసం ఇంకెన్నేళ్లు ఎదురు చూడాలని మదన పడుతున్నారు. సమాన పనికి సమాన వేతనం కల్పించాలన్న సుప్రీం కోర్టు తీర్పును ప్రభుత్వం గౌరవించకుండా, ఉద్యోగుల మధ్య వేతన అసమానతలను పెంచే విధంగా ఈ జీవో నంబర్ 2 ను అమలు చేస్తుంది. ఈ జిఓ కేవలం ఉద్యోగుల ఆర్థిక భద్రతను దెబ్బతీయడమే కాకుండా, రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను ఉల్లంఘిస్తుంది.

జీవో నెంబర్ 2 రద్దు చేసి అందరికీ ఎంటీఎస్ అమలు చేయాలి

జీవో నెంబర్ 2తో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలల లోపు కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు షాక్ ఇచ్చింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ భాగస్వామ్యంలో నడుస్తున్న పథకాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులకు, స్థానిక సంస్థల్లో పని చేస్తున్న ఉద్యోగులకు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు మినిమమ్ ఆఫ్ టైం స్కేల్ వర్తింప చేయకూడదని, ప్రభుత్వ శాఖల్లో మంజూరైన ఖాళీ పోస్టుల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు మాత్రమే అర్హులని తేది 06.01.2025న జీవో 2 విడుదల చేసింది. ఈ జీవో రాజ్యాంగం కల్పించిన సమానత్వ హక్కుకు విరుద్ధం. కృత్రిమ ప్రాతిపదికలు సష్టించి, శ్రమకు తగ్గ వేతనం ఇవ్వకుండా ఉండడమే ఈ జీఓ ఉద్దేశం. ఇతర రాష్ట్రాలతో పోల్చితే, ఆంధ్రప్రదేశ్‌లో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సరైన వేతన నిబంధనలు లేకపోవడం బాధాకరం. ప్రభుత్వం ఆదర్శ యజమానిగా వ్యవహరించి, ఉద్యోగుల హక్కులను పరిరక్షించాలి.. ప్రభుత్వం తక్షణమే జీవో 2ను సవరించి, ఉద్యోగులకు మినిమం టైంస్కేల్ అమలు చేయాలి.

రెగ్యులర్ ప్రక్రియను కొనసాగించాలి

ఆంధ్రప్రదేశ్ రెగ్యులరైజేషన్ ఆఫ్ సర్వీసెస్ ఆఫ్ కాంట్రాక్ట్ ఎంప్లాయీస్ యాక్ట్, 2023 (చట్టం 30/2023) అమలులో ఉంది. జిఓ నెంబర్ 114 తేది 21.10.2023 ప్రకారం, 02.06.2014 లోపు నియమితులై, 20.10.2023 వరకు సర్వీసులో కొనసాగుతున్న సుమారు 10117 మంది కాంట్రాక్ట్ ఉద్యోగులు రెగ్యులరైజేషన్‌కు అర్హులు అని గత వైసిపి ప్రభుత్వం తేల్చింది. ఆరోగ్య శాఖలో 2543 మంది రెగ్యులరైజ్ అయ్యారు. మిగతా ప్రక్రియ ఆగింది. ఈ ఏడాది కాలంలో ఎలాంటి ముందడుగూ పడలేదు. ఈ రెగ్యులర్ పక్రియ ను కొనసాగించాలి. ప్రస్తుత చట్టానికి సవరణలు చేసి ఐదేళ్ళ సర్వీసు పూర్తి చేసిన అందరినీ రెగ్యులర్ చేయడానికి మార్పులు చేయాలి. డిఎస్సి నియామకాల్లో ప్రస్తుతం పనిచేస్తున్న కాంట్రాక్టు టీచర్స్, అధ్యాపకులకు వెయిటేజీ ఇవ్వాలని కూటమి సర్కార్‌కు అనేక వినతులు చేసినా సానుకూల నిర్ణయం రాలేదు. తమిళనాడు, మధ్యప్రదేశ్, ఒడిషా రాష్ట్రాలు ఇప్పటికే కాంట్రాక్టు ఉద్యోగులకు వెయిటేజీ విధానాన్ని అమలు చేస్తున్నాయి. మధ్యప్రదేశ్ రాష్ట్రంలో గెస్ట్ టీచర్లకు రెగ్యులర్ టీచర్ నియామకాల్లో 40% వెయిటేజీ విధానాన్ని తీసుకువచ్చారు. తెలంగాణ, కర్ణాటక కాంట్రాక్ట్ ఉద్యోగులకు వయస్సు సడలింపు చేసి మరి, అనుభవ వెయిటేజీ ఇచ్చాయి.

సంక్షేమ పథకాలు అమలు చేయాలి

కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సంక్షేమ పథకాలు అమలు చేస్తామని కూటమి ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చినప్పటికీ ఈ ఏడాది కాలంలో ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. ఇటీవల ఎన్టీఆర్ భరోసా పెన్షన్, నూతన రేషన్ కార్డులు, తల్లికి వందనం పథకం అమలు చేసినప్పటికీ చిరుద్యోగులకు వర్తింప చేయలేదు. నిత్యావసర ధరలు, రవాణా ఖర్చులు, వైద్య ఖర్చులు, ఇంటి అద్దె విపరీతంగా పెరగడంతో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు సరిపోవడం లేదు. నెలవారీ ఖర్చుల కోసం అప్పులపాల వుతున్నారు.

మంత్రుల కమిటీ నిర్ణయం త్వరగా ప్రకటించాలి.

ప్రభుత్వాలు ఏర్పడినప్పుడల్లా మంత్రుల కమిటీల ఏర్పాటు సహజం . ఔట్సోర్సింగ్ విధానంలో ఉద్యోగుల నియామకాన్ని సమీక్షించేందుకు, ఉద్యోగుల సంక్షేమంపై సిఫార్సులు చేసేందుకు మంత్రులు పొంగూరు నారాయణ, నారా లోకేశ్, పయ్యావుల కేశవ్ సభ్యులుగా మంత్రుల కమిటీ ఏర్పడి మూడు నెలలైంది. . ఔట్సోర్సింగ్ నియామకాల్లో రాజకీయ ప్రమేయం పూర్తిగా తగ్గాలి, మెరిట్, రూల్ అఫ్ రిజర్వేషన్ అమలు జరగాలి. ఆన్లైన్ ద్వారా అప్లికేషను స్వీకరించి, ప్రభుత్వ శాఖల ద్వారా నియామకాలు చేపట్టాలి. ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు సమాన పనికి సమాన వేతనం, పిఎఫ్, ఆరోగ్య భద్రత, ఉద్యోగ భద్రత కల్పించాలి. మంత్రుల కమిటి కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ ఉద్యోగ సంఘాలతో కలసి చర్చించాలి. ఔట్సోర్సింగ్ ఉద్యోగుల ప్రయోజ నాలు అనుకూల నిర్ణయాలు త్వరగా ప్రకటించాలి.

పని గంటలు పెంపు తగదు.

అభివద్ధి చెందుతున్న దేశాలు నిరుద్యోగాన్ని తగ్గించేందుకు పని గంటలు తగ్గిస్తూ, నూతన నియామకాలు చేపడుతూ, కార్మిక హక్కులను పరిరక్షించే నూతన విధానాలు అమలుచేస్తున్న తరుణంలో, దీనికి విభిన్నంగా కేంద్ర బిజెపి ప్రభుత్వం తీసుకువచ్చిన కార్మిక చట్టాల సవరణలను అనుసరించి, ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం కూడా పని గంటలు పెంపు, కార్మికుల విరామాల్లో కోత, మహిళలకు రాత్రిపూట పని తదితర మార్పులు చేసింది. ఇవన్నీ యాజమాన్యాల వ్యాపార సౌలభ్యం కోసం తీసుకొచ్చిన చర్యలు. అసంఘటిత రంగాలలో దాదాపు 50 లక్షల కార్మికుల హక్కులను, ఆరోగ్యాన్ని, జీవన ప్రమాణాలను ఇవి దెబ్బతీస్తాయి. ఇప్పటికే కెజిబివి హాస్టళ్లలో అవుట్ సోర్సింగ్ మహిళా నాన్ టీచింగ్ సిబ్బందిని రోజూకు 12 గంటల పని చేయించడం అమానవీయం.

ఐక్యతా పోరాటంతోనే పరిష్కారం

గత 25 సంవత్సరాల నుండి ప్రభుత్వాలు మారుతున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు మెరుగైన జీవనం లభించడం లేదు. పార్టీలు మారుతున్న వారు అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు ఒక్కటే. తక్కువ జీతాలతోనే పనిచేయించుకొనే విధానాన్నే కొనసాగిస్తున్నాయి. ప్రభుత్వం తక్షణమే జీవో నెంబర్ 2ను రద్దు చేయడం, రెగ్యులరైజేషన్, వెయిటేజీ, సంక్షేమ పథకాలు, మరియు రిటైర్మెంట్ ప్రయోజనాలను కల్పించడం వంటి చర్యలు తీసుకోవాలి. నియామకాల బాధ్యత ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పజెప్పడం వంటి నిర్ణయాల వల్ల తీవ్రమైన నష్టం జరుగుతోంది. రాజ్యాంగం కల్పించిన సమాన పనికి సమాన వేతనం, ఉద్యోగ భద్రత కోసం కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు ఐక్యంగా ఉద్యమించాలి.. ఐక్య పోరాటాలు నిర్మించాలి.



కేఎల్ రాములు, అమృత్ తెలంగాణ
సీనియర్ రిపోర్టర్ స్టేట్ బ్యూరో

# నకిలీ బంగారంతో మోసం – ఇద్దరు నిందితులు అరెస్ట్




అమృత్ తెలంగాణ నిర్మల్ న్యూస్ పోలీస్ స్టేషన్: సోన్ (PS Soan) నెల్లూరు జిల్లా, సంగం మండలం, రాళ్లచెలిక గ్రామానికి చెందిన కర్రెద్దుల మల్యాద్రి (o/o మాల కొండయ్య) మరియు అతని భార్య కర్రెద్దుల సుభాషిని (w/o మల్యాద్రి) ఇద్దరూ కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. తమ ఆదాయం సరిపోవడం లేదని భావించిన వారు, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించి జల్సాలు చేసేందుకు కుట్రకు పాల్పడ్డారు. ఈ నేపథ్యంలో నకిలీ బంగారాన్ని గుండ్ల రూపంలో తయారు చేయించి, నిజమైన బంగారం అని నమ్మబలికి సోన్ మండలం గాంధీనగర్ గ్రామానికి చెందిన పలువురి దగ్గర భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేసారు. అనంతరం వారు పరారయ్యారు. సమాచారం తెలిసిన వెంటనే జిల్లా ఎస్పీ డా. జి.జానకి షర్మిల ఐపిఎస్ గారి ఆదేశాను సారం సోన్ సిఐ జి.గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో, సోన్ ఎస్ఐ కె. గోపీ, లక్ష్మణచందా ఎస్ఐ శ్రీనివాస్, HC చి. విజయ్ కుమార్ లు, ఒక బృందంగా ఏర్పడి నిందితులను చాకచక్యంగా పట్టుకొని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.వీరితో పాటు PC రాజు, భీమన్న, కీర్తన, సంధ్య, లతీఫ్ తదితరులు సాంకేతిక సహకారం అందించారు. ఈ సందర్భంగా నిర్మల్ ఏఎస్పీ రాజేష్ మీన ఐపిఎస్ మాట్లాడుతూ ఎవరైన తక్కువ ధరకు బంగారం ఇస్తామంటే నమ్మి మోసపోవద్దు అని,ప్రజలు ఇలాంటి విషయాల్లో చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

నిందితుల నుండి స్వాధీన పరుచుకున్న వస్తువులు:

నగదు: రూ. 20,000/-

LG టెలివిజన్: విలువ రూ. 30,000/-


ఇతర సామాగ్రి: రూ. 2,000/- విలువ

# ఆరోగ్య శ్రీ పై సమీక్షా సమావేశం – జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధ్యక్షతన చర్చలు



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా మంగళవారం ఆరోగ్య శ్రీ పథకం పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆరోగ్య శ్రీతో అనుసంధానమున్న ప్రభుత్వ మరియు ప్రైవేట్ ఆసుపత్రుల వైద్యులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రైవేట్ ఆసుపత్రుల్లో అన్ని రకాల స్పెషాలిటీ సేవలు అందుబాటులో ఉంచాలని సూచించారు. వైద్య సేవల అమలు తీరుపై ఆసుపత్రుల వైద్యులతో చర్చించి, వారిని ఎదుర్కొంటున్న సమస్యలపై సమీక్షించారు. అలాగే, EJHS ద్వారా ఉద్యోగులు మరియు జర్నలిస్టులకు అందించే వెల్‌నెస్ / కేర్ సేవల అంశాలపై కూడా ఈ సమావేశంలో సమగ్రంగా చర్చ జరిగింది. ఈ సమావేశంలో DMHO నరేందర్ రాథోడ్, డైరెక్టర్ రిమ్స్ జైసింగ్ రాథోడ్, ప్రయివేటు ఆసుపత్రుల వైద్యులు, ఆరోగ్య శ్రీ జిల్లా కో ఆర్డినేటర్ రాధికా, DM సత్యనారాయణ, TL వ్యాస్, విజయ్ గౌడ్, ఆరోగ్య శ్రీ, ఆరోగ్యమిత్ర సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం : జిల్లా కలెక్టర్ రాజర్షి షా




అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని , లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, పిడుగుపాటుకు గురికాకుండా అప్రమత్తతతో ఉండి తగు చర్యలు చేపట్టాలని, టోల్ ఫ్రీ నెంబర్ కి సలహాలు, సూచనలు, సందేహాల నివృత్తి కొరకు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ 18004251939 కు కాల్ చేయాలనీ మంగళవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. కారుమబ్బులు కమ్ముకుని.. భారీ శబ్దాలతో ఉరుములు.. కళ్లు మిరుమిట్లు గొలిపే మెరుపులు వస్తున్నాయంటే పిడుగులు పడతాయని గుర్తించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని, ఈ పిడుగుపాటుకు ఎన్నో పశువులు, ఎంతో మంది మనుషులు మరణిస్తున్నారని, ముఖ్యంగా వ్యవసాయ క్షేత్రాల్లో, చెట్లకింద ఉన్నవారే ఈ పిడుగుపాటుకు గురవుతున్నారని, అసలు ఈ పిడుగుపాటు నుంచి రక్షించుకోవడం ఎలా? ఎక్కడ ఉంటే పిడుగు మనమీద పడకుండా ఉంటుంది? పిడుగు పడకుండా ఉండాలంటే ముందుగా పిడుగు పడే అవకాశం ఉన్నప్పుడు బయట తిరగక పోవడం మంచిదని , ఉరుములు, మెరుపులు వస్తున్నప్పుడు బయటకు వెళ్లక పోవడమే ఉత్తమమని తెలిపారు.

పిడుగుల బారి నుంచి రక్షణ కోసం కొన్ని జాగ్రత్తలు:

బయట ఉండకూడదు:

ఉరుములు, మెరుపులు వస్తున్నప్పుడు బహిరంగ ప్రదేశాల్లో ఉండకూడదు.లోహపు వస్తువులను చేతిలో పట్టుకోవడం మంచిది కాదు. చెట్ల కింద, విద్యుత్ స్తంభాల దగ్గర ఉండకూడదు: పిడుగులు చెట్లపై లేదా విద్యుత్ స్తంభాల దగ్గర పడే అవకాశం ఉంది, కాబట్టి వాటికి దూరంగా ఉండాలి.

నీటిలో ఉండకూడదు: ఉరుములు, మెరుపులు వస్తున్నప్పుడు నదుల్లో, వాగుల్లో, చెరువుల్లో స్నానం చేయడం మంచిది కాదు. భూమి మీద అరికాళ్లు పూర్తిగా పెట్టకుండా వేళ్ల మీద కూర్చోవాలి:

పిడుగు పడినప్పుడు విద్యుత్ ప్రభావం తక్కువగా పడే అవకాశం ఉంటుంది.

ముడుచుకుని కూర్చోవాలి:

మోకాళ్లపై చేతులు, తలపెట్టి దగ్గరగా ముడుచుకుని కూర్చోవడం వల్ల పిడుగు పడినప్పుడు వెలువడే విద్యుత్ ప్రభావం తక్కువగా ఉంటుంది. ల్యాండ్ ఫోన్ మాట్లాడకూడదు. సెల్ ఫోన్ వినియోగిం చవచ్చు (అది కూడ ఇంట్లో ఉన్నపుడు మాత్రమే). స్విచ్ బోర్డ్ నుండి అన్ని కనెక్షన్లు తీసివేయాలి. షవర్ క్రింద స్నానం, చేతులు, గిన్నెలు కడగడం వంటివి చేయకూడదు.ఇంటి తలుపులు, కిటికీల వద్ద నిలబడకుడదు. మూసి ఉంచాలి.ఈ సందర్భంగా ఎక్కువగా ఈ పిడుగుపాటుకు వ్యవసాయ పనులు చేసే రైతులు, ఆరు బయట పనిచేసే భవన కార్మికులు , నీటి గొట్టాలు బిగించే వారు , విద్యుత్ టవర్ల వద్ద పనిచేసే వారు, వాహనదారులు, పాదచారులు పిడుగుపాటుకు ఎక్కువగా గురవుతున్నారని పైన తెలిపిన కొన్ని జాగ్రత్తలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రజలను కోరారు.

# కమ్యూనిస్టు యోధునికి కడసారి నివాళులర్పించిన సీపీఐ(ఎం) శ్రేణులు

తిమ్మాజిపేట :అమృత్ తెలంగాణ: భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు కేరళ మాజీ సీఎం కమ్యూనిస్టు దిగ్గజ వివిఎస్ అచ్చితానందన్ సోమవారం మధ్యాహ్నం కేరళ రాష్ట్రం తిరువనంతపురంలో తుది శ్వాస విడిచిన పోరాట యోధునికి సీపీఐ(ఎం) పార్టీ నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా కడసారి ఘనంగా నివాళులు అర్పించరు. ఈ సందర్భంగా వర్ధన్ పర్వతాలు మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో అత్యంత ప్రజా ధరన కలిగిన నేతలలో ఒకరిగా రాజీలేని పోరాట నేతగా కమ్యూనిస్టు యోధుడు కామ్రేడ్ వీఎస్ అచ్యుతానందన్ అని ఆయన మరణం భారత కమ్యూనిస్టు పార్టీ మార్భిస్టు కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటు అని ఆయన ఈ సందర్భంగా అన్నారు.




నిరుపేద అతి సాధారణ కల్లుగీత కార్మిక కుటుంబంలో 1923 అక్టోబర్ 20న అచ్చుతానందన్ జన్మించి 11 ఏళ్ల వయసులో తండ్రి మరణించిన బాల్యంలోనే కష్టాలను అనుభవిస్తూ 17 ఏళ్ల వయసులో వామపక్ష ఉద్యమంలో అడుగుపెట్టిన అచ్యుతానందన్ కేరళ రాష్ట్రంలోనే ఒక మాస్ లీడర్ గా ఎదిగి సిపిఎం పార్టీ బలోపేతానికి పార్టీ ఎదుగుదలకు పార్టీ అధికారంలోకి రావడానికి తను పోషించిన పాత్ర ఎనలేనిదని ఆయన సందర్భంగా అన్నారు. 1946 ట్రావెన్ కోర్ లో జరిగిన సాయుధ తిరుగుబాటు పాల్గొని నాలుగేళ్లు జైలు శిక్షకు గురయ్యారు 1964లో సిపిఐ నుంచి ఒక వర్గం చీలిపోయి సిపిఎం గా ఏర్పాటు చేసింది అందులో ప్రధానంగా సిపిఎం వ్యవస్థాపక నేతల్లో వివిఎస్ అచ్చుతానందన్ ఒకరు 1965 నుంచి 2016 మధ్యకాలంలో కేరళ రాష్ట్రంలో జరిగిన అసెంబ్లీకి ఏడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి తిరుగులేని నాయకుడిగా పేరు పొందారు.

అవినీతి అక్రమాలకు అనైతకు ఏమాత్రం సహించని వి ఎస్ అచ్యుతానందన్ పార్టీలో జరుగుతున్న విషయాల పైన తీవ్రంగా మందలించేవారు. 82 ఏళ్ల వయసులో తొలిసారిగా ఆయన కేరళ ముఖ్యమంత్రిగా పదవి చేపట్టారు ఆయన పదవి చేపట్టనున్నట్టు నుంచి కేరళలో ఆర్థిక సంస్కరణలో వివిఎస్ తీవ్రంగా వ్యతిరేకించేవారు. కేరళలో కోకో కోలా ప్లాంట్ ఏర్పాటుకు వ్యతిరేకంగా నడిపిన ఉద్యమం బాగా పేరుపొందింది దశాబ్దాల సుదీర్ఘ రాజకీయ జీవితాన్ని గడిపిన ఆయన చివర వరకు నమ్మిన సిద్ధాంతాలకు ప్రజల సంక్షేమానికి కట్టుబడి పని చేశారని అటువంటి మహానేతను కోల్పోవడం పార్టీకి తీరనిలోటు అని ఆయన సందర్భంగా ఆవేదన వ్యక్తం చేశారు. ఆయన నమ్మిన సిద్ధాంతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రజా పోరాటాలను ఉదృతం చేయాలని ఆయన సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాసులు జిల్లా కమిటీ సభ్యులు నరసింహ, పొదిల రామయ్య మండల కమిటీ సభ్యులు సురేష్ నాయకులు మధు, సుభాష్, మల్లికార్జున్, లక్ష్మయ్య, మురళి, నరసింహ, సత్యం, చారి, కురుమూర్తి, వెంకటయ్య, కృష్ణయ్య, బాలయ్య, రాఘవేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

# జీవో 49ని నిలిపివేయటంతో ముఖ్యమంత్రి, మంత్రుల ఫ్లెక్సీకి పాలాభిషేకం

### బోరంచు శ్రీకాంత్ రెడ్డి నివాసంలో ఆత్రం సుగుణక్క తో కలిసి ప్రజాప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ శ్రేణులు



అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ : కొమురం భీమ్ కన్జర్వేషన్ కారిడార్ ఏర్పాటు కోసం ఇచ్చిన జీవో 49ని రాష్ట్ర ప్రభుత్వం నిలిపి వేయటం హర్షించదగ్గ విషయమని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోరంచు శ్రీకాంత్ రెడ్డి లు అన్నారు.జీవో 49ని రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేయాటంతో మావల మండల కేంద్రంలోని శ్రీకాంత్ రెడ్డి నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు,రాష్ట్ర పంచాయతీ రాజ్, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ల ఫ్లెక్సీకి పాలాభిషేకం చేశారు. పార్టీ శ్రేణులతో కలిసి టపాసులు పేల్చి, ఒకరినొకరు స్వీట్లు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఇటీవల ఉట్నూర్ లో రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక శాఖ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావు ఆదివాసులతో సమావేశమై జివో 49ను రద్దు చేస్తామని మాటిచ్చారని, ఇచ్చిన మాట ప్రకారం ప్రజా ప్రభుత్వం జీవో 49ను రద్దు చేసిందన్నారు.జీవో 49 మీద ఆదివాసీలు, గిరిజనులకు ఎటువంటి ఆందోళన చెంద వద్దని.. కాంగ్రెస్ నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం అడవి బిడ్డలకు ఎప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. జిఓ నిలిపివేయాడంతో 330 ప్రభావిత గ్రామాల ప్రజలకు ఇబ్బందులు లేకుండా చేశామని అన్నారు.రానున్న రోజుల్లో కూడా ఆదివాసీలకు ఇబ్బందులకు రాకుండా చూసుకుంటామని అన్నారు.తమ ప్రభుత్వానికి ప్రజా సంక్షేమమే ధ్యేయం అని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్షులు, ముఖ్య నేతలు, యువజన కాంగ్రెస్, కిసాన్ కాంగ్రెస్, INTUC ,NSUI అనుబంధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న ఆత్రం సుగుణక్క

# మాజీ మంత్రి సి ఆర్ ఆర్ సోదరుడు నీ కలిసిన డివిఎంసి మెంబర్ శశికాంత్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఇటీవల కాలంలో అదిలాబాద్ జిల్లా డివి ఎం సి మెంబర్ గా ఎన్నికైన శశికాంత్ ప్రముఖుల్ని కలవడం జరిగింది కాంగ్రెస్ సీనియర్ నాయకులు లక్ష్మణ్ రెడ్డిని శాలువాతో కలవడం జరిగిందిలక్ష్మణ్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీలు అంటే నాకు ఎంతో ఇష్టమని తెలిపారు అదే విధంగా సి ఆర్ ఆర్ ఆలోచన విధానంగానే నేను నడుచుకుంటానని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మాల సంఘం మాజీ జిల్లా అధ్యక్షులు భూమన్న అమృత్ తెలంగాణ తెలుగు దినపత్రిక ఎడిటర్ సింగిడి అమృత్ మరియు మాల సంఘం నాయకులు కలవడం జరిగింది

# పసిప్రాణాలకు భరోసా కరువు.. ఆపదలో రేపటి పౌరులు

అచ్చంపేట :అమృత్ తెలంగాణ: అప్పుడే పుట్టిన నవజాత శిశువులకు శ్వాస కోశ, తక్కువ బరువు, ఉబ్బసం పసిరికలు, ఊపిరితిత్తుల సమస్యలు,ఇతర ఆరోగ్య సమస్యలు గుర్తించి వెంటనే శిశువులకు వైద్యం అందించడానికి పట్టణంలోని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రిలో ఎస్ ఎన్ సి యు ( స్పెషల్ నియోనిటాల్ కేర్ యూనిట్ ) ను 2019లో ఏర్పాటు చేశారు.నియోజకవర్గంలో చెంచుపెంటలు, గిరిజన తండాలు,ఏజెన్సీ పల్లెలు అధికంగా ఉన్నాయి. పట్టణానికి 60, 80 కిలోమీటర్ల దూరంలో పల్లెలు ఉన్నాయి. ఏ ఆరోగ్య ఆపద వచ్చిన పట్టణంలోని ప్రాంతీయ ఆసుపత్రి రావలసి ఉ ంటుంది. నల్లమల్ల అటవీ ప్రాంతంలో అవగాహన రూపంతో గర్భిణీ మహిళలు పౌష్టికాహార లోపంతో ఉంటున్నారు. పుట్టిన శిశువులు అనారోగ్యంగా పుడుతున్నారు. శిష్యులకు వైద్యం అందించాలని ప్రధాన లక్ష్యంతో ఇక్కడ ఎస్ ఎన్ సి యు సెంటర్ ను ఏర్పాటు చేశారు. నవజాత శిశువు కేంద్రం లో పరికరాలు లేకపోవడంతో పసిపిల్లలకు వైద్యం అందడం లేదు. గత నాలుగేళ్లుగా నిధులు మంజూరు చేయకపోవడంతో కేంద్రం నిర్వహణ అస్తవ్యస్తంగా మారింది. పసిపిల్లల ప్రాణాలకు భరోసా కరువైంది. ప్రతి నెలలో ఆసుపత్రిలో 50 ప్రసవాలు జరుగుతుంటాయి. అప్పుడే పుట్టిన శిశువులు బయట వాతావరణానికీ తట్టుకోలేకపోతుంటారు వైద్యం కోసం నవజాత




శిశు కేంద్రానికి ప్రతిరోజు 30 మందికి పైగా శిశువులను తీసుకొస్తున్నారు.

పరికరాలు పనిచేయడం లేదు

నవజాత శిశు కేంద్రంలో శిశువుల వెచ్చదనం కోసం 20 ఫార్మర్లు ఉన్నాయి. కానీ రెండు మాత్రమే పనిచేస్తున్నాయని సిబ్బంది తెలిపారు. ఆక్సిజన్ ఫ్లో మీటర్స్ రిపేర్ వచ్చాయి. పల్స్ మీటర్స్ పనిచేయడం లేదు. బబుల్ సిపాప్ యంత్రం ( శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది ఉన్నప్పుడు. ఈ యంత్రం ద్వారా శ్వాసను అందిస్తారు కానీ ఈ యంత్రం ఇక్కడ లేదు.,) ఊపిరితిత్తులకు చికిత్స అందించే వెంటిలేటర్ సౌకర్యం కూడా లేదు.ఎస్ ఎన్ సి యు విభాగంలో సరిపోను వైద్యులను, సిబ్బందిని నియమించాలని పరికరాలు పని చేయకపోవడంతో తప్పనిసరి పరిస్థితుల్లో ప్రైవేటు ఆసుపత్రులను ఆశ్రయిస్తున్నారు.

# నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం.

భువనగిరి :అమృత్ తెలంగాణ: భువనగిరి ఇన్నర్ విల్ క్లబ్ వారి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం స్థానిక ఎస్ ఎల్ ఎన్ ఎస్ కళాశాల ఎదురుగా ఉన్న వివేరా హాల్లో నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన సమావేశంలో డిస్ట్రిక్ట్ చైర్మన్ కే స్వర్ణలత ప్రమాణస్వీకారాన్ని నిర్వహించారు. అధ్యక్షులుగా ఈ లావణ్య, కార్యదర్శిగా వెంకమ్మ, కోశాధికారిగా భాగ్య, ఐఎస్ఓ గా సుభాషిని ఎడిటర్ గా ఉ మామ ఉమాదేవి ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం వికలాంగులకు సైకిల్ బహుకరించారు. ఆశావాకర్లకు చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్నర్ క్లబ్ సభ్యులు డాక్టర్ జయశ్రీ, బండారు జయశ్రీ, జ్యోతి, సునీత, సుమిత్ర, రెడ్ క్రాస్ సభ్యులు పాల్గొన్నారు



# కెల్విన్ క్లెయిన్ ఇన్నర్‌తో రెచ్చిపోయిన బ్యూటీ



కపూర్ గాళ్స్ అనగానే సోనమ్ కపూర్, జాన్వీ కపూర్, ఖుషీ కపూర్ అంటూ కొందరు గుర్తుకు వస్తారు కపూర్ గాళ్స్ అనగానే సోనమ్ కపూర్, జాన్వీ కపూర్, ఖుషీ కపూర్ అంటూ కొందరు గుర్తుకు వస్తారు. కానీ బాలీవుడ్ లో కపూర్‌ల కుటుంబంతో సంబంధం లేకుండానే మరో కపూర్ గాళ్ నటిగా రాణిస్తోంది. ఫ్యాషన్ అండ్ మోడలింగ్ ప్రపంచంలో తనదైన ముద్ర వేసిన ఈ బ్యూటీ భవిష్యత్ లో పెద్ద స్టార్ అవ్వాలని కలలు గంటోంది. ఇక ఆకాంక్ష సోషల్ మీడియా పోస్టులకు భారీ ఫాలోయింగ్ ఉంది. ఆకాంక్ష రంజన్ కపూర్ బాలీవుడ్ లో అప్ కమింగ్ స్టార్. గిల్టీ (2020) చిత్రంతో సినీ రంగ ప్రవేశం చేసిన ఈ బ్యూటీ ఆరంగేట్రమే ఫిల్మ్‌ఫేర్ అవార్డుల నామినేషన్‌ను అందుకుంది. నెట్‌ఫ్లిక్స్ సిరీస్ రే (2021)తో ఓటీటీ రంగంలోకి ప్రవేశించింది. ఆకాంక్ష తండ్రి శశి రంజన్ అనుష్క రంజన్ అనే అక్క ఉంది. తను కూడా నటి. జమ్నాబాయి నర్సీ స్కూల్ నుండి పాఠశాల విద్యను పూర్తి చేసిన తర్వాత, ఆకాన్షా విస్లింగ్ వుడ్స్ నుండి యాక్టింగ్ డిప్లొమాను అభ్యసించింది. .సింగిల్ గానా? ఆకాంక్ష కపూర్ తన కెరీర్‌ను 2019లో టెలివిజన్ ఫ్యాషన్ సిరీస్ డీకోడెడ్‌తో ప్రారంభించింది. ఆ తర్వాత 'తేరే దో నైనా' అనే మ్యూజిక్ వీడియోలో అపరశక్తి ఖురానాతో కలిసి కనిపించింది. 2020లో నెట్‌ఫ్లిక్స్ చిత్రం గిల్టీతో సినీ రంగ ప్రవేశం చేసింది. ఈ చిత్రంలో అత్యాచార బాధితురాలిగా కనిపించింది. ఆకాంక్ష నటనకు ఉత్తమ సహాయ నటి (మహిళ)గా నామినేషన్ దక్కించుకుంది. తర్వాత 2021 నెట్‌ఫ్లిక్స్ సిరీస్ రేతో తన వెబ్ ప్రపంచంలోకి ప్రవేశించింది. ఈ సిరీస్‌లో హర్షవర్ధన్ కపూర్ సరసన కనిపించింది. ఆమె తదుపరి సంగీత వీడియో 'హమ్ హి హమ్ దే'లో ఆషిమ్ గులాటీతో కలిసి కనిపించింది. ఆ తర్వాత రాజ్‌కుమార్ రావ్, రాధికా ఆప్టే మరియు హుమా ఖురేషీలతో కలిసి 'మోనికా, ఓ మై డార్లింగ్'లో కనిపించింది. ఆకాంక్ష నటించిన రెండవ చిత్రమిది. ఇది విమర్శకులు సినీ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. ఆకాంక్ష నటిగా ఫైన్ అయింది. తనకంటూ ఓ ప్రత్యేక మార్గాన్ని ఏర్పరుచుకునేందుకు ఆకాంక్ష హార్డ్ వర్క్ చేస్తోంది. ప్రస్తుతం మాయా వన్ అనే చిత్రంలో నటిస్తోంది.

# మడత పడిన నడుముతో దేవియాని గ్లామర్ ట్రీట్

ఎక్స్‌ప్రెషన్స్, ఆ అటిట్యూడ్ చూస్తుంటే అందరి ఫోకస్ ఆమెపై యూ టర్న్ తీసుకోకుండా ఉండదు. ఇన్‌స్టాగ్రామ్‌లో సోషల్ మీడియా యాక్టివిటీతో ఎప్పుడూ ఫోకస్‌లో ఉండే నార్త్ బ్యూటీ దేవియాని శర్మ తాజాగా షేర్ చేసిన గ్లామర్ ఫొటోలు ఇప్పుడు తెగ వైరల్ అవుతున్నాయి. ఆమె ఫాలోవర్లకు అందించిన ఈ లుక్‌కు నెటిజన్లు ఫిదా అయిపోయారు. ఎర్ర రంగు బ్లౌజ్, ఆకుపచ్చ చీరతో సంప్రదాయ దుస్తుల్లో కనిపించిన దేవియాని తన గ్లామర్ లుక్‌తో ఫోటోషూట్‌కి కొత్త డెఫినిషన్ ఇచ్చింది. ఎక్స్‌ప్రెషన్స్, ఆ అటిట్యూడ్ చూస్తుంటే అందరి ఫోకస్ ఆమెపై యూ టర్న్ తీసుకోకుండా ఉండదు. ఫొటోలు చూసిన నెటిజన్లు 'ఫైర్' కామెంట్లతో ఫుల్ ట్రెండ్‌లోకి తీసుకొస్తున్నారు. దేవియాని శర్మ మొదటగా యూట్యూబ్ వెబ్ సిరీస్‌లతో వెలుగులోకి వచ్చారు. 'సేవ్ ది టైగర్స్', 'షైతాన్', వంటి వెబ్ కంటెంట్ ప్రాజెక్టుల్లో ఆమె నటనకు మంచి గుర్తింపు వచ్చింది. ముఖ్యంగా సైతాన్ సిరీస్‌లో ఆమె పోషించిన ఇంటెన్స్ క్యారెక్టర్‌కు సంబంధించిన లుక్స్, యాక్షన్ సీన్స్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. దేవియాని ఏ పాత్రలోనైనా ఒదిగిపోయే నైపుణ్యం ఉండటంతో ఆమెకు వరుసగా అవకాశాలు వచ్చాయి. వెబ్ సిరీస్‌లతో పాటు సినిమాలపై కూడా ఫోకస్ పెడుతున్న దేవియాని త్వరలో టాలీవుడ్‌లో ఒక మంచి పాత్రతో




రాబోతున్నట్లు సమాచారం. తెలుగులో ఆమెకు పూర్తి స్థాయి గ్లామర్ రోల్స్‌తో పాటు పెర్ఫార్మెన్స్‌ను హైలైట్ చేసే పాత్రలపై ఆసక్తి ఉంది. ఈ మధ్య వచ్చిన ఓ ఫోటోషూట్‌లో కూడా ఆమె స్టన్నింగ్‌గా కనిపించడం చూస్తే, స్టార్ ఇమేజ్ కోసం ఎలా ప్లాన్ చేసుకుంటున్నదో అర్థమవుతోంది. ఇటీవల ఆమె పుట్టినరోజు సందర్భంగా చాలా సెలబ్రిటీలు, ఫ్యాన్స్ సోషల్ మీడియాలో విషెస్ చెబుతుండగా, ఆమె పోస్ట్ చేసిన స్టైలిష్ లుక్స్‌కి హృదయాలే పెట్టేశారు. దేవియాని సోషల్ మీడియాలో నిత్యం యాక్టివ్‌గా ఉండే బ్యూటీ. ఇన్‌స్టా రీల్స్, ట్రెండింగ్ ఫోటోషూట్లతో ఫాలోయింగ్ పెంచుకుంటూ కెరీర్ పరంగానూ ముందుకు సాగుతోంది.

# ఆలయంలో జరిగే ప్రోగ్రాంకు వచ్చి స్పృహ తప్పిన హీరో విశాల్

తాజాగా ఒక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశాల్ ఇలాంటి పరిస్థితి ఎందుకు ఏర్పడింది? అసలేమైంది? అన్న వివరాల్లోకి వెళితే. తమిళ సినీ నటుడు విశాల్ అనారోగ్యానికి గురయ్యారు. దేవాలయంలో జరిగే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన.. ఉన్నట్లుండి ఒక్కసారిగా వేదికపై స్పృహ తప్పి పడిపోవటంతో కలకలం రేగింది. ఆ వెంటనే ఆయనకు ప్రాథమిక చికిత్స అందించారు. ఇటీవల కాలంలో ఆయన ఆరోగ్యంపై పలు వార్తలు వస్తున్న వేళ.. తాజాగా ఒక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన విశాల్ ఇలాంటి పరిస్థితి ఎందుకు ఏర్పడింది? అసలేమైంది? అన్న వివరాల్లోకి వెళితే.. తమిళనాడులోని విల్లుపురం జిల్లాలోని కూవాగంలోని కూత్తాండవర్ ఆలయంలో చిత్తిరై వేడుకల్ని నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం రాత్రి ట్రాన్స్ జెండర్లకు మిస్ కూవాగం 2025 పోటీల్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హీరో విశాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమం జరుగుతుండగా ఒక్కసారిగా విశాల్ స్పృహ తప్పి పడిపోయారు. దీంతో అక్కడి వారిలో ఆందోళన నెలకొంది. వెంటనే ఆయనకు ప్రాథమిక చికిత్స అందించారు. అయితే.. ఆయన ఆహారం తినకపోవటం వల్లే నీరసానికి గురై.. స్పృహ తప్పినట్లుగా తెలుస్తోంది. అక్కడే ఉన్న తమిళనాడు మాజీ మంత్రి పొన్ముడి ఆయన్ను ఆసుపత్రికి తీసుకెళ్లారు. అక్కడ ప్రాథమిక చికిత్స చేశారు. దీంతో విశాల్ కోలుకున్నారు. అరగంట తర్వాత తిరిగి కార్యక్రమానికి హాజరు కావటంతో ఊపిరి పీల్చుకున్నారు. ఇటీవల మదగజ రాజా సినిమా ప్రమోషన్స్ లోనూ విశాల్ నీరసంగా కనిపించటం.. దానికి సంబంధించిన వీడియోలు తెగ వైరల్ అయ్యాయి.

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# పవన్ హీరోయిన్‌ని ఇలా ఎప్పుడూ చూడలేదు!



'కహోనా ప్యార్ హై'తో దేశవ్యాప్తంగా భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న అమీషా పటేల్ ఆ తర్వాత 'బద్రి' సినిమాతో టాలీవుడ్ కి పరిచయమైంది 'కహోనా ప్యార్ హై'తో దేశవ్యాప్తంగా భారీ ఫాలోయింగ్ సంపాదించుకున్న అమీషా పటేల్ ఆ తర్వాత 'బద్రి' సినిమాతో టాలీవుడ్ కి పరిచయమైంది. హృతిక్ సరసన బాలీవుడ్ లో, పవన్ కల్యాణ్ సరసన టాలీవుడ్ లో పరిచయమైంది. అటుపై తెలుగులో పలువురు అగ్ర హీరోల సరసన నటించింది ఈ బ్యూటీ. పవన్ కల్యాణ్, మహేష్, బాలకృష్ణ లాంటి టాప్ స్టార్ల సరసన నటించింది. కానీ దురదృష్టవశాత్తూ ఇక్కడ ఆశించిన స్థాయికి ఎదగలేదు. అటుపై బాలీవుడ్ లో వరుస చిత్రాలతో బిజీ అయింది. అక్కడ అగ్ర హీరోల సరసన అమీషా నటించింది. కెరీర్ ఆద్యంతం తనదైన అందం, హొయలుతో ఉర్రూతలూగించిన అమీషా పటేల్ కి ఇటీవల ఏజ్ సమస్యలు ఎక్కువయ్యాయి. వయసు పెరుగుతుంటే పోటీ ప్రపంచంలో అమీషాకు అవకాశాలు తగ్గిపోయాయి. దీంతో ఈ బ్యూటీ సోషల్ మీడియాల్లో గేమ్ ఛేంజర్ గా మారేందుకు తనవంతు ప్రయత్నాలను విడిచిపెట్టడం లేదు. పదే పదే బోల్డ్ ఫోటోషూట్లతో విరుచుకుపడుతోంది. తాజాగా అమీషా షేర్ చేసిన ఫోటోషూట్ దీనికి సింబాలిక్ అంటూ నెటిజనులు కామెంట్లు చేస్తున్నారు. బుట్టబొమ్మ ఆన్ సెట్స్ కి సోలోగా..సింగిల్ గానా? ఇటీవలే గదర్ 2తో భారీ బ్లాక్ బస్టర్ అందుకున్న అమీషా నిరంతరం తన సోషల్ హ్యాండిల్‌లో బోల్డ్ ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తోంది.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com